# వేసవిమబ్బు

'చిన్నా'

పొద్దుట్నించీ ఎకౌంట్స్ చూస్తూ కూర్చున్న నేను గొప్ప బోర్ ఫీలయ్యాను. ఇది పోవాలంటే ఒకటే సాధనం. అది 'మందు'. ఆఫీస్‌రూమ్ లాక్ చేయమని బాయ్‌కి చెప్పి స్కూటర్ కీస్ తీసుకొని బయటపడ్డాను.

చలికాలం కావటాన అప్పటికే దట్టంగా చీకటి వచ్చేసింది. నా వాహనం అలవాటు ప్రకారం 'సెలమ్ బార్'వైపు సాగింది.

బార్ లోపల డిమ్‌లైట్ల కాంతి.... తెల్లటి డ్రస్సుల్లో పరుగులుతీసే బేరర్లు.... మనసుని రెచ్చగొట్టే పాశ్చాత్య సంగీతం.... మనిషి వివేకాన్ని ఖూనీచేసే మందు.... వాటి మధ్య దేవతా వస్త్రాలు ధరించిన క్యాబరే డాన్సర్ నృత్యం...

ఈ వాతావరణం చూస్తుంటే భారతదేశం బీదదేశం అనేమాట పచ్చి అబద్ధం అనిపిస్తుంది.

అరుపులు కేకలు— వీటి మధ్య కష్టమర్స్ ఆర్డర్స్—

బాయ్ జిన్ విత్ లిమ్కా.

రెండు బీర్

ఆఫ్ బాటిల్ విస్కీ

టూ ప్లేట్స్ మటన్ చిప్స్.

ఇలా సాగిపోతూ వుంది అక్కడివారి ధోరణి కార్నర్ టేబుల్ దగ్గర కూర్చుందామని అటు చూశాను—

ఓహ్.... కలా.... నిజమా?

ఎదురుగా విశ్వం.

నాకు కాలేజీలో క్లాస్‌మేట్. క్లోజ్ ఫ్రెండ్.

వాడు అంతే; నన్ను చూడగానే ఆశ్చర్యం ఆనందం ముఖంలో ప్రతిఫలిస్తుండగా లేచి కౌగిలించుకొన్నాడు.

"అబ్బా.... ఎన్నాళ్ళకురా! ఏం చేస్తున్నావిక్కడ? ఎక్కడ వుంటున్నావు? ఏదైనా వుద్యోగం...." అంటూ ఆగాడు.

"నేను సివిల్ కాంట్రాక్ట్సు చేస్తున్నాగా. ఒక సంవత్సరం అయింది ఇక్కడికొచ్చి వుండేది 'అప్ లాండ్స్'లో. నా వర్క్ స్పాట్ అరకులోయ దగ్గరలో వుంది. ఆఫీసు ఇక్కడే వుంది. వారానికి నాలుగురోజులక్కడ. మూడు రోజులిక్కడా వుంటున్నాను. నాకు పెళ్ళయింది ఒక బాబు కూడానూ. మరి నీ సంగతేమిటి?" అని ప్రశ్నించాను వాడు మరొక ప్రశ్న వేయటానికి ఆస్కారం లేకుండా.

"నేనా.... ప్రస్తుతానికి గుమస్తాగిరీ వెలగబెడ్తున్నాను"

"అదేంటిరా? సినిమాలలో చేరతానని వెళ్ళినవాడివి ఎందుకు తిరిగొచ్చావ్?" ఆదుర్దాగా అడిగాను.

ఇంతలో బేరర్ వచ్చి "ఏం కావాలి సార్?"

మా క్కావలసినవి ఆర్డర్ ఇచ్చి మళ్ళీ మాటల్లో పడ్డాము.

కాలేజీలో చదువుకొనేటప్పుడు అమ్మాయిల దృష్టిలో విశ్వం ఒక హీరో. తెలుగు సినిమాలలో హీరోకుండాల్సిన లక్షణాలన్నీ విశ్వానికుండేవి. మంచి ఒడ్డు. పొడుగుతో నల్లని కర్లింగ్ హెయిర్, చక్కని ముక్కు చూడగానే ఎవరినైనా ఇట్టే ఆకర్షించేవాడు. మంచి ముహూర్తం చూసుకొని స్నేహితుల ప్రోత్సాహంతో మద్రాస్ రైలెక్కాడు. పాపం; అక్కడ వీడి ప్రయత్నాలేమీ సక్సెస్ కాలేదట. ఆరోజు తర్వాత మరల ఇదే కలవటం. మనిషి ఏమీ మారలేదు. అదే ఉషారు.

విశ్వం గ్లాసు ఖాళీ అయింది. ఇంకో పెగ్‌కి ఆర్డరిచ్చి. "ఫ్యామిలీ ఇక్కడే వుందా?" అన్నాను.

నా ప్రశ్నకు విరగబడి నవ్వాడు. అంతగా నవ్వవలసినదేమిటో నాకర్థం కాలేదు.

"మార్కెట్లో పాలు దొరుకుతుంటే, ఆవుని కొనటం ఎందుకు?"

నాలో కుతూహలం పెరిగింది. "ఏంట్రా కథ?" అన్నాను.

"నేను ఇక్కడికొచ్చి మూడు నెలలైందిరా; ఒక మంచి ఫ్యామిలీ ఫిగర్ పరిచయం అయింది"

"అదృష్టవంతుడివిరా!" నాలో దాచాలన్నా దాగని అసూయ తొంగిచూసింది.

"పరిచయం చాలా గమ్మత్తుగా అయిందిలే; వాళ్ళ ఇల్లుకూడా అప్‌ల్యాండ్స్‌లోనే. నన్ను చాలా ప్రేమగా చూస్తుంది. పైగా ఆర్థికంగా కూడా సహాయం చేస్తుంది. లేకపోతే నేను బార్‌కెలా రాగలను గుమస్తాగాడ్ని".

విశ్వం కళ్ళలో తృప్తి. ఏదో సాధించిన ఘనత రెండూ పోటీపడుతున్నాయి.

నాకు ఆ ఫ్యామిలీ ఫిగర్ గురించి ఇంకా కొంచెం వివరాలు తెలుసుకోవాలని వుంది. వెంటనే అడిగితే బాగుండదు. విశ్వాన్ని ఇంటికి పిలిస్తే.... అవును.... రేపు బాబు బర్త్‌డే...

"విశ్వం.... రేపు మా బాబు బర్త్‌డే. పార్టీ ఏమీ చేయటంలేదు చాలారోజుల తర్వాత

పరిచయం చాలా గమ్మత్తుగా అయిందిలే! వాళ్ళ ఇల్లుకూడా అప్‌ల్యాండ్స్‌లోనే నన్ను చాలా ప్రేమగా చూస్తుంది పైగా ఆర్థికంగా కూడా సహాయం చేస్తుంది లేకపోతే నేను బార్ కెలారాగలను గుమస్తాగాడ్ని విశ్వం కళ్ళలో తృప్తి ఏదో సాధించిన ఘనత పోటీ పడ్డాయి.

కలుసుకొన్నాంగదా సరదాగా కబురు చెప్పుకో వచ్చు ఐదు గంటలకల్లా గా॥ అన్నాను. నా విజిటింగ్ కార్డ్ యిస్తూ.

ఇంటికెళదాం అన్పించి బేరర్‌ని బిల్ తెమ్మన్నాను నేను పర్స్ తెరవబోయేంతలో ఈలోపలే విశ్వం రెండు వందనోట్లు బిల్ ప్లేట్‌లో వేశాడు.

పర్స్ జేబులో పెట్టుకుంటూ తలెత్తిన నాకు



ఎదురుగా ప్లేట్‌లో ఎర్ర మరకలైన నోట్లు.... అప్పటిదాకా నిషా ఎక్కని నాకు. ఒక్కసారి తల గిర్రున తిరుగుతున్న అనుభూతి.... అనుమానంగా చూశాను వాటికేసిమరల... అవును అవే....తనకి బాగా గుర్తున్నాయి.

రేపు ఇంటికొస్తాడుగా అప్పుడే ఇద్దర్ని ముఖాముఖి అడగవచ్చు.

రేపు గట్టిగా రమ్మని మరోసారి విశ్వానికి చెప్పి బార్ నుంచి బయటకొచ్చాను.

బార్ నుంచి బయటకురాగానే వెంటనే ఇంటి కెళ్ళాలన్పించలేదు. రామకృష్ణా బీచ్ వైపువెళ్ళి అలా ఇసుకలో వెల్లికిల పడుకున్నాను.

వాతావరణం ప్రశాంతంగావుంది. ఆనందం కోల్పోయో లేక ఆనందంకోసమో ఒంటరిగానూ, జంటలుగానువున్న మనుషులు...... అక్కడక్కడ.

నాలో సంఘర్షణ మొదలయింది.

నాలుగు నెలల్నుంచీ తను సరిగ్గా ఇంటి దగ్గరే వుండటంలేదు. ఒంటరితనాన్ని భరించలేక సుమతి ఈవిధంగా చేసిందేమో తను మాత్రంలేడూ ఒ టరిగా అక్కడ. తనేమైనా తిరిగేడా ఇలాగే?

నోర్ముయ్ : నీతులు చెప్పకు నా అంతరాత్మ గట్టిగా కసిరింది.

విశ్వం చెప్పేప్పుడు నీక్కూడా ఆ అనుభవాన్ని పొందాలనిపించలేదూ నిలదీసింది.

నిజమే అయినా తను మగవాడు. మగవాడి హం అంతరాత్మని జోకొట్టింది. మంచు చిన్నపాటి వరంలాగా పడుతుంది. ఇంకతప్పదు గూటికిచేరుకోవాలి లేచిబయలుదేరాను.

సుమతి ఇంకా నిదరపోనట్టుంది. ఏదో పుస్తకం చదువుతూకూర్చొనుంది.

అందం ఆకర్షణ సంతోషానికి
అంబడిపూడి
సింగారం (బ్యూటిబుక్)
జుత్తుపెంచుకోటానికి రాలకుండా నిగనిగలాడుతుండడానికి. ఏరకం. మొహానికి ఎటువంటిమేకప్పు చేసుకోవాలి? కళ్ళు పెదిమలు. గొంతు చేతులు కడుపు కాళ్ళు గోళ్ళు చర్మసౌందర్యం: చిట్కాలు, మొటిమలు. పొక్కులు. చారలు ముడతలు రాకుండా ఏం చేయాలి? నిత్యకళ్యాణిలా, పెళ్ళి కూతురిలా, రోజా వుండడానికి అందానికి మెరుగులుపెట్టుకోడానికి, ప్రఖ్యాతసినిమాతారలు హేమమాలిని జీనత్ అమన్ షానజ్‌హుసేన్ చెప్పిన రహస్యాలు. ఇంట్లోనే అందానికి మెరుగులుదిద్దే 101 మిత్రమాలు ఎలా చేసుకోవాలి పూర్తిమేకప్పవివరణ మగాళ్ళకు కూడా సూచనలు వెల 10/-రూ
పురుషుని ఆకర్షించడమెలా?
పోట్లాడే భర్త, నిర్లక్ష్యంచేసే ప్రియుడు. స్త్రీ నుంచిపురుషుడు కోరేదేమిటి? స్త్రీగా ఇంటా. బయటా. పడకగదిలో ఎప్పుడు ఎలాప్రవర్తించాలి? ఆకర్షణ నిలబెట్టుకోడమెలా? ఈనాటి వధువు తెలుసుకోవలసిన, అనేక విషయాలు. కవ్వించి. రెచ్చగొట్టి, కోర్కెలు తీర్చుకొని పురుషుని — గుప్పెట్లో పెట్టుకోడమెలా? ప్రేమాభిమానాలు పొందడమెలా? సంతోషంగా సంసారం చేయడమెలా? లక్షలాది స్త్రీల కోరికపై తెలుగులో మొదటి పుస్తకం భార్యలతో బాధపడుతున్న మగాళ్ళు యీ పుస్తకం కొని చదివించండి. మార్పు గమనించండి. వెల రూ॥ 10/- యిరవైనాలుగు రూపాయలుపంపితే రిజిస్టర్డుపోస్టులోపంపుతాము. ముందుగాడబ్బుపంపాలి. వి.పి.పి. పద్ధతి లేదు.
జలజ ప్రచురణలు
విజయవాడ-3.
EXCEL

డ్రస్ చేంజ్ చేసి బెడ్‌రూంవైపు వెళుతుంటే "భోజనానికి రండి" అంది సుమతి.

"బయట తిన్నాను" అనేసి మరోమాటకు అవకాశం ఇవ్వకుండా లోపలికెళ్ళి ముసుగు పెటాను

"ఊళ్ళోవుండేదే తక్కువ ఉన్నప్పుడు కూడా ఇంటికి పెందలాడేరాక ఏమిటో ఈ తిరుగుళ్ళు." సుమతి వంటింట్లో గిన్నెలుసర్దుతూ గొణుక్కుంటున్నది రేపు తేలుతుంది నీసంగతి అనుకుని రాని నిద్ర నటిస్తూ కళ్ళు మూసుకున్నాను.

* * *

తెల్లవారి సాయంత్రం సమయం ఐదు గంటలుదాటింది. ఐదున్నర.... ఆరు ... ఆరున్నర.... ....బహుశా విశ్వం రాడేమో తన ఫ్యామిలీ ఫిగర్ ఇల్లు. నాఇల్లు ఒకటేనన్న విషయం విజిటింగ్ కార్డ్ చూస్తే తెలిసిందేమో లేక వచ్చి బయటనుంచి చూసివెళ్ళిపోయాడేమో లేచిలోపలికెళ్ళాను. సుమతి అప్పుడే బాబుకు స్నానంచేయించినట్టుంది; తలతుడుస్తూ కబుర్లుచెబుతోంది. సుమతట.... సుమతి.... .... ఎవరు పెట్టారోగాని ఆ పేరుకున్న పవిత్రతని నాశనం చేసింది. రాత్రినుంచి సీరియస్‌గా వున్నానని గమనించి "ఏమిటండీ ఇంట్లో వుండటమే తక్కువ. వున్నప్పుడైనా సరదాగా వుండక ఏమిటి అలా డల్‌గా వున్నారు?" అని నాలుగైదుసార్లు అడిగింది.

"నేను లేకపోయినా మంచి కాలక్షేపం అవుతున్నదిగదా" నాలోనేనే గొణుక్కున్నాను.

నా అనుమానానికి అర్థంలేదేమోనని అనిపిస్తోంది కాసేపు కానీ.... ఆ నోట్లు.... ఆ సిరా మరకలు .... బ్యాంక్ నుంచి క్యాష్ తెచ్చి టేబిల్ లో పెట్టడంతో అంతకుముందు అక్కడ ఎర్రసిరా ఒలికిందన్న సంగతి గమనించక.... నోట్లకి ఎర్రటి గుర్తులు పడ్డాయి. బాబు పుట్టిన రోజు డ్రస్ కొనటానికి అవే ఇస్తున్నప్పుడు, సుమతి "ఇవేంటండీ, ఇలా ఈ మరకలుంటే నోట్లు తీసుకుంటారా? అని అడగటం ఒద్దను కొన్నా గుర్తొస్తోంది. నేనేం తక్కువచేసానని ఇంత ద్రోహానికి తలపెట్టింది. అయినా విశ్వం వస్తే తెలిసిపోతుంది అసలురంగు.... ఇంకా రాలేదేమిటి రాడేమో!

నా ఆలోచనలకు అంతరాయం కలిగిస్తూ గేటుముందు ఆటో ఆగిన చప్పుడు.

ఎవరో చూద్దామని వరండాలోకెళ్ళాను. విశ్వమే.



## కొత్త కాపురం

కొత్తగా పెళ్ళయింది మోహన్‌కి.

"ఏమోయ్! ఎలా వుంది కొత్త కాపురం. మరీ అలా చిక్కిపోయావేం!" అడిగాడు అమర్.

"ఏం చెప్పను గురూ పూర్వమయితే ఓ హోటలు కాకపోతే మరో హోటలుకు వెళ్ళేవాడిని. ఇప్పుడా అవకాశంలేదుగా!" అన్నాడు మోహన్ విచారంగా

—కె. విశాలి (తెనాలి)

విశ్వంలో ఏం మార్పులేదు సంగతి తెలిసే వచ్చాడా?

ఆటో పంపించి గేటు వేస్తూ వెనక్కి తిరిగిన విశ్వం నన్ను చూసి "ఒరేయ్ ఇట్రారా"

ఓహో... క్షమించమంటాడా... సినిమాల్లోలా చూద్దాం.

"ఇటు చూడు. ఈ సందు చివర ఆకుపచ్చ మేడ వుంది చూశావు. అది మా ఫ్రెండ్ ఇల్లు. అదేరా మా ఫ్యామిలీ ఫిగర్".

అది బట్టలకొట్టు చమన్‌లాల్ మేడ. నాకు ఒక్కక్షణం నోట్లోంచి మాట రాలేదు. అప్పటికి పజిల్ సాల్వ్ అయింది. కానీ మరి ఆ నోట్లు... లోపలికి రారా అనేసి గబగబా సుమతి దగ్గరకెళ్ళాను.

"బాబు పుట్టినరోజు డ్రస్ ఎక్కడ తీసుకున్నావ్?" అని అడిగాను.

"ఎప్పుడూ తీసుకునే షాపులోనే. అదే చమన్‌లాల్ డ్రస్ సెంటర్లో" ఎందుకడిగాడో ఆ ప్రశ్న అర్థంగాక తెల్లబోయి చూస్తూ.

అంటే సుమతి దగ్గరనుంచి చమన్‌లాల్ షాపులోకి అక్కడినుంచి చమన్‌లాల్ ఇంటికి తర్వాత విశ్వం జేబులోకి.... ఓహ్ .... అదా సంగతి

*